కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతి పత్రం అందజేస్తున్న రావిరాల ప్రజలు

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 21 : ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా ఆయన అర్జీలను స్వీకరించి మాట్లాడారు. ప్రజల అర్జీలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలన్నారు. మొత్తంగా 114 అర్జీలు వచ్చాయని, వాటిని శాఖల వారీగా విభజించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. నెల్లికుదురు మండలం రావిరాలకు చెందిన శ్రీలత తనకు బోదకాలు ఉందని, పింఛన్ మంజూరు చేయాలని అర్జీ పెట్టుకున్నారు. ఇస్లావత్‌తండాకు చెందిన కిషన్‌కు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల రుణ మాఫీ కాలేదని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డేవిడ్, లెనిన్ వత్సల్ టోప్పో పాల్గొన్నారు.

పెద్దముప్పారం ఎంపీపీఎస్‌లో తన కూతురిని చేర్పిస్తున్న ఉపాధ్యాయురాలు సుమతి

కూతురిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయురాలు

దంతాలపల్లి, అక్టోబర్ 21 : మండలంలోని పెద్దముప్పారం గ్రామంలోని ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సుమతి తన కూతురును ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచింది. ఇటీవల ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించిన సుమతి పెద్దముప్పారం ఎంపీపీఎస్‌లో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్నది. కాగా, తన కూతురిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన ఆమెను హెచ్ఎం కిసాన్‌నాయక్ అభినందించారు.

శ్రీనివాసరావుకు అవార్డు

మహబూబాబాద్ రూరల్ : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కైలైఫ్ ఫౌండేషన్, శారద ఎడ్యుకేషన్ సొసైటీ వారు సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కాసం శ్రీనివాస్‌రావుకు టీచర్ ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం చేసింది. శ్రీనివాస్ రావును పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది.

ఏకరూప దుస్తుల పంపిణీ

కొత్తగూడ : మండలంలోని కొత్తపల్లి గ్రామ ట్రైబల్ వెల్ఫేర్ ప్రైమరీ పాఠశాలలో 20 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ సోమవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులను కల్పిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, సీఆర్‌పీలు అశోక్, వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

బయ్యారం, అక్టోబర్ 20 : విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రామచంద్రాపురం మాజీ ఎంపీటీసీ మంగీలాల్ అన్నారు. సోమవారం మండలంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎర్జీడ్రింక్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుకుంటే సమాజంలో గుర్తింపుతోపాటు ఉన్నతస్థాయి చేరకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్ల గణేశ్, దూదిమెట్ల లింగయ్య, సురేశ్, కల్యాణ్ పాల్గొన్నారు.

నర్సింహులపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కురవి: రైతు ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- రైతుభరోసా, రుణమాఫీ చేయకుంటే ప్రజలే పాడె కడుతరు..
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- కురవిలో రైతు ధర్నా

కురవి, అక్టోబర్ 21 : కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత కళ్ల బొల్లి మాటలతో కాలం వెల్లదీస్తున్న, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచిన ఆ పార్టీకి గుణపాఠం తప్పదని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. రైతు భరోసాను ఎగ్గొట్టిన రేవంత్‌రెడ్డి సర్కారు వెంటనే గద్దె దిగాలని, ఇచ్చిన హామీ అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం కురవి మండల కేంద్రంలోని గుడి రస్తా వద్ద బీఆర్ఎస్ శ్రేణులు రైతుధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పడాన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీసినట్లు రుజువైందని దుయ్యబట్టారు. పూటకో మాట.. రోజుకో ఆటలా ప్రభుత్వ తీరు తయారైందన్నారు. ఎన్నికల సందర్భంగా రాహుల్‌గాంధీ సాక్షిగా రైతులకు గత డిసెంబర్ 9 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న మాట సీఎం మరిచిపోయాడన్నారు. ఊక దంపుడు ఉపన్యాసాలతో కొండకు వెంట్రుక వేసినట్లుగా కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చిందన్నారు. రైతులకు సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి ఇచ్చి, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్న రేవంత్‌రెడ్డి నిరుద్యోగులపై లాఠీ చార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆసరా పింఛన్ల పెంపు, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం, మహిళలకు రూ.2500 వంటి పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం చెబుతారన్న కేసీఆర్ మాటలను రేవంత్‌రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని గుర్తు చేశారు. రైతులను మోసం చేస్తామంటే ఊరుకునేదిలేదని, బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందన్నారు. మూసీ సుందరీకరణ జపం మానుకొని, ఆరు గ్యారెంటీలు, 13 వాగ్దానాలు, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్, సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్రయ్య, ఆలయ మాజీ చైర్మన్ బదావత్ రాజునాయక్, తోట రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, చిన్నం భాస్కర్, నూతక్కి నర్సింహారావు, బాదె నాగయ్య, గుగులోత్ నెహ్రూ, కొణతం విజయ్, బండి యతిరాజ్, నామ సైదులు, రాంలాల్, గుండోజు శ్రీనివాస్, చంటి, బస్వ శ్రీను, యూత్ నాయకులు సంగెం భరత్, వినోద్, శ్రీనివాస్, మక్కల వెంకన్న పాల్గొన్నారు.

రైతుల ఉసురు పోసుకోవద్దు

నర్సింహులపేట : రైతుభరోసా అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నదాత ఉసురు పోసుకుంటున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు. కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు. టీడీ సంజీవకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమం కోసం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తే, కాంగ్రెస్ సర్కారు ఒక్కొక్కటిగా రద్దు చేస్తున్నదన్నారు. రైతుబంధును రైతుభరోసాగా మార్చి ఏటా ఎకరానికి రూ.15వేలు, క్వింటాలు వడ్లకు రూ.500 బోనస్, కౌలు రైతులకు భరోసా, రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని ప్రకటించి మోసం చేసిందన్నారు. రైతుబంధు పథకాన్ని ఎత్తేసేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. ఇప్పటివరకు ఇంకా 50శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు కుంభం సువీర్‌రెడ్డి, నెలకుర్తి సత్తిరెడ్డి, ఖాజామియా, గుగులోత్ రవి, బండి రమేశ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, శ్రీశైలం, సర్వర్, వంశీ, కాలు, వెంకన్న, శ్రీను, బాలు, లింగ్యా, నవీన్ పాల్గొన్నారు.

పత్తి, పెసర కొనుగోలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 21 : వ్యవసాయ మార్కెట్‌లో పత్తి, పెసర, మక్కజొన్న ఉత్పత్తులను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం మార్కెట్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు అజ్మీరా రవి, భూక్యా వీరన్న, నునావత్ బాలాజీ మాట్లాడుతూ.. ఏటా మార్కెట్ ఈ నామ్ ద్వారా పంట ఉత్పత్తులకు వ్యాపారులు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తారని, రెండు రోజుల నుంచి సర్వర్ డౌన్ ఉందని మార్కెట్‌కు తీసుకొచ్చిన పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం లేదన్నారు. దీంతో మార్కెట్‌లోనే పడిగాపులుగాయాల్సి వస్తుందని, ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు. జిల్లా మార్కెట్ అధికారి నారాయణ, టౌన్ సీఐ దేవేందర్ రైతులకు సర్దిచెప్పి జనరల్ వేలం ద్వారా కొనుగోలు చేసేలా ఒప్పించడంతో రైతులు ఆందోళన విరమించారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా

పెద్దవంగర : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వరంగల్–ఖమ్మం రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ.. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందిపెడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహేశ్, రవి, గణేశ్, మనోజ్, కార్తీక్, సాయి, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

ఉమేశ్(ఫైల్)

నెల్లికుదురు: యువకుడు అదృశ్యమైన ఘటన మండలంలో సోమవారం జరిగింది.ఎస్సై రమేశ్ బాబు కథనం ప్రకారం.. నర్సింహులగూడేనికి చెందిన వనగండ్ల ఉమేశ్ వరంగల్‌లో కూలి పనికి అని చెప్పి, ఈ నెల 17న ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇండ్లలో వెతికినా సమాచారం లభించలేదు. అతడి సోదరుడు వనగండ్ల నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

గూడూరు : పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గూడూరు సీఐ బాబురావు, ఎస్సై గిరధర్‌రెడ్డి సోమవారం బాధితులకు అప్పగించారు. గూడూరు, అయోధ్యపురం గ్రామాలకు చెందిన రేవంత్, లక్ష్మీనారాయణ, సరోజ, రాంధన్ అనే వ్యక్తులు కొద్దిరోజుల క్రితం తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. సీఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి సెల్‌ఫోన్లను కనిపెట్టి తిరిగి అప్పగించారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు దొరికేలా కృషి చేసిన కానిస్టేబుల్ సుమలతను సీఐ అభినందించారు.

కేసముద్రంలో మార్కెట్‌లో సర్వర్ డౌన్

కేసముద్రం : వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం సర్వర్ పని చేయక రైతులు ఇబ్బంది పడ్డారు. ఈ నామ్ ప్రకారం రైతుల పంట ఉత్పత్తులకు లాట్ నంబర్ కేటాయించిన తర్వాత వ్యాపారులు ఆన్‌లైన్‌లో ధరలు నిర్ణయిస్తారు. అయితే ఇంటర్‌నెట్ పని చేయకపోవడంతో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. డ్రా పద్ధతిలో రైతుల పంట ఉత్పత్తులకు కొనుగోలు చేశారు. దీంతో సాయంత్రం వరకు రైతులు మార్కెట్‌లోనే పడిగాపులుగాయాల్సి వచ్చింది.

33 కేవీ కొత్త విద్యుత్ లైన్ ప్రారంభం

నెల్లికుదురు, అక్టోబర్ 21: మండలంలోని రామానుజపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33 కేవీ లైన్‌ను సోమవారం ఎస్‌పీడీఎల్‌సీఎల్ మహబూబాబాద్ ఎస్ఈ నరేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా రూ.51లక్షలతో 33/11కేవీ రామానుజపురం నుంచి 132కేవీ నెల్లికుదురు వరకు 6.5 కిలో మీటర్ల మేర నూతనంగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఒవర్ లోడ్ సమస్య తగ్గిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈ మధూదన్, ఏడీఈ చలపతిరావు, ఏఈ సింధూ, ట్రాన్స్ కో ఎస్ఈ రాంమోహన్‌రావు,శ్రీనివాస్‌రావు, రమేశ్ చంద్ర, రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఆదివాసీల ఆశాజ్యోతి కుమ్రం భీం

గంగారం, అక్టోబర్ 21 : ఆదివాసీల ఆశాజ్యోతి కుమ్రం భీం అని గ్రామ దొర, పటేళ్లు బర్ల మల్లయ్య, ఈక లక్ష్మీనారాయణ అన్నారు. కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా మండలంలోని కామారం గ్రామ కూడలి వద్ద సోమవారం కుమ్రం భీం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఈక రాంచందర్, ఈసం రామారావు, ఈక జగ్గారావు, ఈక సతీశ్ పాల్గొన్నారు.

1/70 చట్టం జోలికి వస్తే సహించం

గూడూరు, అక్టోబర్ 21 :1/70 చట్టం జోలికొస్తే సహించేదిలేదని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ హెచ్చరించారు. ఏజెన్సీలోని గిరిజనేతరులను తరలించాలని కోరుతూ సోమవారం మండలకేంద్రంలో తహసీల్దార్ శ్వేతకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..1/70యాక్ట్‌ను రద్దు చేయాలని వలస గిరిజనేతరులు రాజ్యాంగం ద్వారా అమలవుతున్న చట్టాలను అవహేళన చేయడం సరికాదని, వెంటనే వీరిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, మైదాన ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు, నాయకుడు ముఖర్జి, జిల్లా అధ్యక్షుడు సారయ్య పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

తొర్రూరు: డివిజన్ కేంద్రంలో వ్యాపార, వాణిజ్య వర్గాల సంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసినట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ వెల్లడించారు. 28న ఎన్నికలు జరుగనున్నాయని, పోటీల్లో పాల్గొనే వారు సంఘం కార్యాలయంలో 23న ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు నామినేషన్లు అందజేయాలని, తదుపరి 6 గంటలకు వివరాలు వెల్లడిస్తామన్నారు. 25న సాయంత్రం 4గంటల వరకు ఉపసంహరణ, 6గంటలకు తుది జాబితా విడుదల చేస్తామన్నారు. 28న సోమవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు, మధ్యా హ్నం 3గంటల తర్వాత ఫలితాలు వెల్లడిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణ కమిటీ బాధ్యులుగా మోహన్‌రెడ్డి, ఎం వెంకటేశ్వరరావు, నాగేశ్వర్ రావు, నాగేశ్వర్‌రావు, ప్రసాద్, నర్సయ్య, అనిల్, శ్రీనివాస్, నర్సయ్య, ఉమ, సోమేశ్వర్, శ్రీనివాస్, అనిల్‌కుమార్‌ను నియమించినట్లు తెలిపారు.

విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

చిన్నగూడూరు : గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై స్థానిక అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి పరిష్కరించాలని సీజీఆర్ఎఫ్–1 చైర్మన్ వేణుగోపాల్ అన్నారు. మండల కేంద్రంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో సోమవారం విద్యుత్ విని యోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు, గృహవిని యోగదారులకు సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.కార్య క్రమం లో రమేశ్ (సీజీఆర్ఎఫ్–1 టెక్నికల్ మెంబర్), చరణ్‌దాస్ (సీజీఆర్ఎఫ్ ఫైనాన్స్), రా మారావు (ఇండిపెండెంట్), ఎస్ఈ నరేశ్, డీఈ మధుసూదన్, ఏఈ నవ్య పాల్గొన్నారు.



మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్సీ రవీందర్ రావు

హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్సీ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 21 : మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు. తక్కళ్లపల్లి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ మర్రి రంగారావు పాల్గొన్నారు.

ట్రెజరీ ఎంప్లాయీస్ ఐడీ ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్ : నూతన ఉపాధ్యాయులకు ట్రెజరీ ఎంప్లాయీస్ ఐడీ నంబర్లు ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో ఖజానా అధికారి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. డీఎస్సీ ద్వారా జిల్లాలో 362 మంది ఉపాధ్యాయులు నియామకమయ్యారని, వారికి వేతనాలు చెల్లించాలంటే ఐడీ కార్డులు కావాలన్నారు. ఎస్టీవో కార్యాలయంలో జాప్యం చేయకుండా వెంటనే అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ, శ్రీనివాస్, రాజశేఖర్, వెంకన్న పాల్గొన్నారు.

గిరిజన భూములకు రక్షణ కల్పించాలి

మహబూబాబాద్ రూరల్ : గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని లంబాడా హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలో ఆర్డీవో అలివేలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమానాయక్ మాట్లాడుతూ.. గూడూరు మండలంలో అసైన్డ్, చెరువు శిఖం భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో విచ్చలవిడిగా అమ్ముతున్నారని, నాలా పర్మిషన్ లేకుండా భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారులు పరిశీలించి, గిరిజన భూములను కాపాడాలన్నారు. కార్యక్రమంలో శివవర్మ, మంగీలాల్, వీరన్న, బాలు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌ను వేరే ప్రాంతానికి మార్చాలి

కేసముద్రం : నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్‌ను తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్మించొద్దని, వేరే ప్రాంతానికి మార్చాలని ఎంసీపీఐయూ నాయకులు సోమవారం డీటీ ఎర్రయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసముద్రం మండల కేంద్రంలో తరచూ విద్యుత్ సమస్య ఏర్పడుతుందని, వినియోగదారుల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని మహిమూద్‌పట్నం సమీపంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న భూమి భవిష్యత్ అసవరాలకు ఉపయోగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మర్రిపల్లి మొగిళి, బిచ్చానాయక్, ప్రతాప్‌రావు, రాజేశ్వర్‌రావు, హాలు, వెంకన్న పాల్గొన్నారు.

'నా సంతకం ఫోర్జరీ చేశాడు'

గూడూరు, అక్టోబర్ 21 : సంతకాన్ని ఫోర్జరీ చేసి తన పరువుకు భంగం కలిగించాడని గూడూరు మండలం చంద్రుగూడెం గ్రామం తాళ్లతండాకు చెందిన బానోత్ లాలు సోమవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశాడు. తన పేరు, సంతకాన్ని ఉపయోగించి ఓ వ్యక్తి గూడూరు గ్రామంలోని కొంతమంది భవన యాజమానులకు 1/70 చట్టం పేరుతో నోటీసులు అందేలా చేశాడని, వాస్తవానికి అతడికి తనకు ఏ సంబంధంలేదన్నారు. పీసా చట్టం, 1/70 చట్టం పేరుతో గూడూరు గ్రామంలోని భవన యజమానులను బెదిరించి డబ్బులు వసూలు చేశాడని పేర్కొన్నాడు. గ్రామస్తులకు ఇచ్చిన నోటీసులకు తనకు ఎలాంటి సంబధం లేదని, తన సంతకం ఫోర్జరీ చేసి నోటీసులకు కారణమైన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపాడు.

రాజునాయక్‌కు డాక్టరేట్

కురవి : మండలం రాజోలు శివారు పోలంపల్లి తండాకు చెందిన బదావత్ రాజునాయక్ ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ వెంకటరమణ పర్యవేక్షణలో 'సోషియో, ఏకానమిక్ అండ్ పొలిటికల్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరెట్ అందుకున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బలపాల విద్యార్థులు

కురవి : డోర్నకల్‌లో ఈనెల 19న జరిగిన జిల్లాస్థాయి ఫుట్‌బాల్, రగ్బీ ఎంపిక పోటీలకు కురవి మండలం బలపాల ఉన్నత పాఠశాల విద్యార్థులు 10 మంది ఎంపకైనట్లు పాఠశాల హెచ్ఎం కే నర్సింహారెడ్డి తెలిపారు. అండర్–14 ఫుట్‌బాల్‌లో ఆర్ శ్రీలక్ష్మీప్రసన్న, దీపిక, కరిష్మా, కీర్తి, అండర్–14 బాలుర విభాగంలో నందకిశోర్, రాహుల్, సాయిచరణ్, యశ్వంత్, అండర్–17 రగ్బీ పోటీల్లో ఉదయ్‌కుమార్, అండర్–14లో సన్ని ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పీఈటీ శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డి, బీవీ ప్రసాద్, గోపి కృష్ణ, సీతారాములు, జయశ్రీ, మోతీలాల్, షకీరా బేగం, రాజేశ్వర్ అభినందించారు.

కరపత్రాల ఆవిష్కరణ

నెల్లికుదురు : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 25న జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్ర కరపత్రాలను జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ సెంటర్‌లో ఆవిష్కరించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ నేతృత్వంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నాయకులు అశోధ బాస్కర్, మహేశ్, రమేశ్, రాంబాబు, శ్రీకాంత్, దర్గయ్య, సంజీవ, అనిల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

తొర్రూరు : ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జన్నపురెడ్డి సోమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు.కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యా కూబ్, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్, తొర్రూరు మండల కమిటీ సభ్యుడు సాయిమల్లు, సాంబయ్య, శ్రీనివాస్, దర్గయ్య పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎల్లయ్య

బొల్లం ఎల్లయ్య

నెల్లికుదురు : రామన్నగూడెం గ్రామానికి చెందిన బొల్లం ఎల్లయ్యను గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డికి ఎల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చిన్నగూడూరు : మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యుడు ఎస్ కే అబ్బాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అబ్బాస్ టెన్త్ బ్యాచ్‌మెట్స్ రూ.13వేలు, కిసాన్ పరివార్ సంస్థ వ్యవస్థాపకుడు భూపాల్‌నాయక్ ఆదేశాలతో సంస్థ ప్రతినిధులు రూ.10వేలు అతడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు మోసిన్‌బేగ్, శ్రీనివాస్, గౌరీషా, యాకూబ్‌గౌడ్, అంబరీష, కాజిపాషా, నరేందర్, నారాయణ, సంస్థ మండల కో ఆర్డినేటర్స్ గణేశ్, శంకర్‌నాయక్, వెంకటరమణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★అశోక్ మోటార్స్ కంపెనీ తరపున ప్రతీ మండలంలో పనిచేయుటకు డీలర్స్ & డిస్ట్రిబ్యూటర్స్ & BDM లు కావలెను. వెంటనే సంప్రదించగలరు. సెల్:9490320345

NTW-000

CHANGE OF NAME

★I, AKULA SRI VANI (New Name), previously called MANASA AKULA (Old Name), and R/o H.No. 8-7-62, Govindarajulagutta, Girmajipet, Warangal Mandal, Warangal Dist., TG., India, and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే